## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.11.12.2018.**

## లారీని అజాగ్రత్తగా నడిపి బైకును ఢీకొట్టిన కేసులో డ్రైవర్‌కు ఆరు నెలలు జైలు శిక్ష మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పటమట పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.935/2012 సెక్షన్ 304(ఎ, 338ఐ.పి.సి.134 (ఎ)(బి) రెడ్ విత్ 187** యమ్.వి.యాక్ట్ కేసులో నిందితుడైన విశాఖపట్నం, మొగిలీపురం గ్రామం, సబ్బవరానికి చెందిన సిరిపురపు దేముడు(45)పై ది.11.12.2018న 3వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితునకు ఆరు నెలలు జైలు శిక్ష మరియు రూ.1,500 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, జయప్రకాష్ నగర్‌కు చెందిన జీడిగుంట సాయి కళ్యాణ్ ది.25.12.2012న సాయంత్రం 6 గంటలకు తన స్నేహితుడు అయిన పమ్మి కిషోర్ అలియాస్ స్టిఫెన్ మరియు తన తమ్ముడు అయిన మైకెల్ బెనాయ్ మనోహర్ అలియాస్ సన్నీ ముగ్గురూ కలసి ఎపి24ఎల్7909 నెంబరు గల బజాజ్ బైకుపై అటోనగర్ వెళ్ళి తిరిగి విజయవాడ, పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మహానాడు రోడ్డు, వైష్ణవీ కారు షాపు సమీపంకు వచ్చు సరికి వారికి వెనుక నుండి వస్తున్న ఎపి31టిటి0320 నెంబరు గల సిమెంట్ లోడుతో ఉన్న లారీని నడుపుతున్న పై నిందితుడు అతి వేగంగా అజాగ్రత్తగా లారీని నడిపి ముందు వెళ్ళుతున్న బైకును గ్రుద్దగా బైకు నడుప్పుతున్న పమ్మి కిషొర్ అలియాస్ స్టిఫెన్, వెనుక కూర్చున్న మనోహర్, సాయి కళ్యాణ్‌లు క్రింద పడిపోగా కిషోర్, మనోహర్‌లపై నుండి లారీ ఎక్కడం వల్ల వారిద్దరు అక్కడికక్కడే మృతిచెందడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన ప్రమాదంపై వెనుక కూర్చున్న జీడిగుంట సాయి కళ్యాణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటమట పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ బి.లావరాజు గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితుడైన విశాఖపట్నం, మొగిలీపురం గ్రామం, సబ్బవరానికి చెందిన సిరిపురపు దేముడు(45)ను, ది.28.12.2012న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఏపిపి శ్రీమతి జె.విజయ లక్ష్మీ గారు వాదనల మేరకు నిందితుడైన విశాఖపట్నం, మొగిలీపురం గ్రామం, సబ్బవరానికి చెందిన సిరిపురపు దేముడు(45)పై న్యాయ స్థానంలో నేరం రుజువు కావడంతో 3వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ జి.వెంకటేశ్వర్లు గారు ది.11.12.18న నిందితునకు ఆరు నెలలు జైలు శిక్ష మరియు రూ.1,500 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

---xx---